ప్రజల మాట ప్రగతి బాట

ఆసిఫాబాద్ నియోజకవర్గం


జైనూర్: లెండిజాలలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు


వాంకిడి: బెండారలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రెబ్బెనలో ప్రచార రథంలో తిరుగుతూ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రజలే నా బలం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి
- జిల్లా కేంద్రంలో మార్కెట్ ఏరియాలో ప్రచారం
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం


ఆసిఫాబాద్ : ప్రచారంలో భాగంగా కుట్టుమిషన్ కుట్టుతున్న కోవలక్ష్మి

ఆసిఫాబాద్,నవంబర్11: ప్రజలే నా బలం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వారసంతలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలసి ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపునకు వెళ్లి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. వారసంతకు వచ్చిన ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజవర్గ ఎమ్మెల్యేగా ప్రజలందరి సహకారంతో మరో సారి అవకాశం కల్పించాలని కోరారు. తనను ఆసిఫాబాద్ ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న, నాయకులు కార్తీక్, రవి, ప్రసాద్, సాయి, నజీర్, సత్యం, సాయిశ్రవణ్, సల్మాన్, సంగీత, ఉమ, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

**• కోవలక్ష్మి గెలుపునకు కృషి చేస్తాం: అంబాల రవి**

ఆసిఫాబాద్,నవంబర్11: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి ఎమ్మార్పీఎస్ టీఎస్ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాల రవి తెలిపారు. శనివారం కోవలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో మాదిగలను ఎవరు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ కోసం గతంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, రాజు, నరేశ్ , దాసు, రాజయ్య ఉన్నారు.

**• విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం**

జైనూర్ నవంబర్ 10: మండలంలోని అడ్డేసరా, కొండిబాగూడ, అంతపుర్‌గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్ మాట్లాడుతూ, గడిచిన 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కినక రాంశావ్, గునాజి జిల్లా సీనియర్ నాయకులు మెస్రం అంబాజీ మాజీ సర్పంచ్ పంద్రా శేకుబాయి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుమ్ర భగ్వంత్‌రావ్, ఎంపీటీసీ ఆత్రం జుగాదిరావు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు మడావి భీంరావ్, సర్పంచులు గోవిందరావు మెస్రం పార్వతి బాయి లక్ష్మణ్, మాధవరావు, కనక ప్రతిభ వెంకటేశ్ కందారె బాలాజీ, కుమ్ర కేశవరావు, మహేశ్వరి, రాహుల్, జాదవ్ దూరిభాయ్, రాథోడ్ సవితా, పుసం రాము, గేడాం లక్ష్మీబాయి, నరహరి, శంకర్, నాయకులు దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్, సతీశ్ ముండే, ఉపసర్పంచ్ సమాధాన్, తదితరులు పాల్గొన్నారు.

**• కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి..**

జైనూర్ నవంబర్ 10: గిరిజన గ్రామాల్లో దండారి సంబురాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో దండారి సంబురాల్లో భాగంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొని గుస్సాడీలతో కలిసి ఆనందోత్సవాల మధ్య నృత్యం చేశారు. అదేవిధంగా మండలంలోని గౌరీ గ్రామానికి చెందిన దండారి బృందం శనివారం లేండిజాల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా లేండిజాల గ్రామస్తులు గౌరీ దండారి బృందానికి ప్రత్యేక స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా వారిని సత్కరించారు. అదేవిధంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గ్రామాన్ని సందర్శించి ఎత్మసుర్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని ఆదివాసులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసులకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. అదేవిధంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న కోవలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ దండారి సంబురాల్లో దేవతకు వేడకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆత్రం శంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, ఎంపీపీ కుమ్ర తిరుమలా విశ్వనాథ్, యువ నాయకులు జన్నావార్ పవన్‌కుమార్, జిల్లా సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

**• కారు గుర్తుకే ఓటు వేద్దాం..**
**కోవలక్ష్మినే గెలిపిద్దాం**

వాంకిడి,నవంబర్ 11: మండలంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శనివారం మండలంలోని బెండార గ్రామపంచాయతీలో, చిన్న బెండార గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల యువ నాయకుడు దీపక్ ముండే మాట్లాడుతూ, రైతులకు,వృద్ధులకు, అన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని త్వరలోనే బెండరా గ్రామపంచాయతీ పరిధిలోని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ రాబోతోందని తద్వారా చాలా మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో కోవ లక్ష్మిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, గణేశ్, అన్నరావు, పటేల్,


తిర్యాణి : సమావేశంలో మాట్లాడుతున్న హన్మండ్ల జగదీశ్

రవి, శంకర్, నానాజీ, రహీమ్, జావేద్ పాల్గొన్నారు.

**• కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలి**

రెబ్బెన, నవంబర్ 11: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణలు పిలుపునిచ్చారు. మండలంలోని సింగల్‌గూడ గ్రామంలో వార్డు సభ్యుడు అదే హన్మంతు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా, రెబ్బెన లో బీఆర్ఎస్ ప్రచార రథం రాగా మండల నాయకులు రథంపై తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు రెబ్బెన మండలంలోని అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ జౌరోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు బోమ్మినేని శ్రీధర్, అన్నపూర్ణ మురళీగౌడ్, రాపర్తి అశోక్, రామడుగుల శంకర్, చిలుముల నర్సింహులు, శ్యాంరావు, పాపయ్య, రాంచందర్, సురేశ్, శంకర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

**• బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**

తిర్యాణి,నవంబర్ 11: మండలంలోని చిన్నఅరడపల్లి,పెద్ద అరటిపల్లి , ఏదులపాడ్, మాణిక్యాపూర్, భీంపూర్, హాస్నూర్,తదితర గ్రామాల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గోడ ప్రతులు, మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంచుతూ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను మరోసారి గెలిపిస్తే తెలంగాణను మరింత అభివృద్ధి చేస్తారన్నారు. కోవలక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు హన్మండ్ల జగదీశ్, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, సర్పంచ్‌ల సంఘం జిల్లా, మండలాధ్యక్షుడు గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, ఏదులపాడ్ సర్పంచ్ మడావి గోపాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు ముత్యం రాజయ్య, శంకరయ్య, కాసం రాజయ్య ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్ మార్కెట్ ఏరియాలో ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి


రెబ్బెన: సింగల్‌గూడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ని గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి మద్దతు తెలుపుతున్న టీఎస్ ఎమార్పీఎస్ నాయకులు